క్లుప్తంగా

నేడు ప్రభుత్వ విప్ రాక

మోత్కూరు : మున్సిపల్ కేంద్రానికి బుధవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌లు రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ కేంద్రం పరిధిలో నిర్మించిన రిటైర్డ్ ఉద్యోగుల అదనపు భవనం ప్రారంభిస్తారని తెలిపారు.

విశ్వకర్మ యోజనను సద్వినియోగం చేసుకోవాలి

భువనగిరి రూరల్ : విశ్వకర్మ యోజనను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ అధ్యక్షుడు పీవీ శ్యామ్ సుందర్ రావు అన్నారు. మండలంలోని బొల్లేపల్లి గ్రామంలో మంగళవారం పీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశ్వకర్మ యోజన ఉచిత నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అశోక్ జిల్లా కార్యవర్గ సభ్యులు కొత్తపెల్లి చంద్రశేఖర్, బుగ్గ దేవేందర్, నానంచర్ల బాల నరసింహ, గాదె శివప్రసాద్, నువ్వుల పద్మ పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని వినతి

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందించినవారిలో కొసనం భాస్కర్‌రెడ్డి, దొనకొండ కిష్టయ్య, నల్ల గణేష్, తదితరులు ఉన్నారు.

కుర్చీలు, ఫ్యాన్ బహూకరణ

బీబీనగర్: మండల కేంద్రంలోని పీహెచ్‌సీ సబ్ సెంటర్‌కు కాంగ్రెస్ జిల్లా నాయకుడు కాసుల అంజనేయులుగౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం కుర్చీలు, ఫ్యాన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ నాయకుడు సాయిగౌడ్, శ్రీకాంత్, సదానంద్, వేణు, రాజు, చింటు, ప్రశాంత్, నరేష్ పాల్గొన్నారు.

రజక రిజర్వేషన్ సమితి జిల్లా ఉపాధ్యక్షుడిగా వెంకటేశ్

సంస్థాన్ నారాయణపురం: తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా ఉపాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన ఉప్పల వెంకటేష్‌ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపి మంగళవారం నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జూపల్లి నగేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, డైరెక్టర్లు

చౌటుప్పల్ : మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం పీఏసీఎస్ చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, సీఈఓ ఎరుకల రమేష్, డైరెక్టర్లు బోరెం నర్సిరెడ్డి, రూపమ్మ, దూర్కి కృష్ణ, పబ్బతి వెంకటయ్య, దొడ్డి శ్రీశైలం, సాయిలు, పానుగోతు సూర, శిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

మహా సభలను జయప్రదం చేయాలి

చౌటుప్పల్ : ఈ నెల 28నుంచి 30వరకు పశ్చిమబెంగాల్ రాష్ట్ర రాజధాని కలకత్తాలో నిర్వహించనున్న అఖిలభారత న్యాయవాదుల సంఘం జాతీయ మహా సభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తడక మోహన్, జిల్లా కమిటీ సభ్యులు రమేష్, ఖయ్యాం మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. మహాసభలో న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారన్నారు.

గీత కార్మికుడికి గాయాలు

భువనగిరి రూరల్ : తాటిచెట్టు పైనుంచి కింద పడడంతో ఓ గీత కార్మికుడికి గాయాలయ్యాయి. భువనగిరి మండలం చందుపట్ల గ్రామానికి చెందిన అంతరి భాస్కర్‌గౌడ్ కుల వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో భాస్కర్‌గౌడ్ రోజూమాదిరిగా మంగళవారం బొల్లేరు రోడ్డులో తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అతడిని భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు.

షార్ట్ సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధం

సంస్థాన్ నారాయణపురం: షార్ట్‌సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధమైంది. సంస్థాన్ నారాయణపురం మండలం వావిళ్లపల్లి గ్రామానికి చెందిన ఆడేపు శంకయ్య-లక్ష్మమ్మలు పనులకు బయటికి వెళ్లారు. ఈ క్రమంలో షార్ట్‌సర్క్యూట్ గుడిసెకు మంటలు అంటుకున్నాయి. దీంతో ఆస్పత్రి నిమిత్తం దాచిన రూ.1.50లక్షలు, వంట సామగ్రి, ఇతర వస్తువులు, దుస్తులు కాలిపోయాయని బాధితులు తెలిపారు.

బహుమతులు అందజేత

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని తాళ్లసింగారంలో నిర్వహించిన బాక్స్ క్రికెట్ పోటీల విజేతలకు మంగళవారం బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిని ఇబ్రహీం జట్టు, ద్వితీయ బహుమతిని తాళ్లసింగారం జట్టు గెలుచుకున్నాయి. కార్యక్రమంలో గూడూరు నవీన్‌రెడ్డి, శ్రీకాంత్, సురేష్, తిరుమల్, రాజు, శివప్రసాద్, దిలీప్, శివాజీ పాల్గొన్నారు.

పెద్దవాగులో చెత్త డంపింగ్

- ఆలేరు మున్సిపాలిటీలో ఏర్పాటు చేయని డంపింగ్ యార్డు
- స్థానిక వాగులో చెత్తను డంప్ చేస్తున్న వైనం
- దుర్వాసనతో ఇబ్బందులు



పెద్దవాగులో చెత్త డంప్ చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

ఆలేరురూరల్ : ఆలేరు మున్సిపాలిటీలో డంపింగ్ యార్డు లేకపోవడంతో మున్సిపాలిటీలో సేకరించిన చెత్తను పెద్దవాగులో డంపింగ్ చేస్తున్నారు. దీంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. డంపింగ్ యార్డు నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి వచ్చిన భూసేకరణలో జాప్యం కారణంగా డంపింగ్ యార్డు నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. ఆలేరు మున్సిపాలిటీలో 12 వార్డులు 5530 గృహాలు ఉన్నాయి. మున్సిపాలిటీ వార్డుల నుంచి రోజు సేకరిస్తున్న 2.4 మెట్రిక్ టన్నుల తడి, పొడి చెత్తను స్థానిక పెద్దవాగులో డంప్ చేస్తున్నారు. చెత్తను పందులు రోడ్డుపైకి లాగడం, వర్షం వచ్చినప్పుడు అది చిత్తడిగా మారి దుర్వాసన వెదజల్లుతోందని.. చెత్తకు నిప్పు పెట్టిన సమయంలో పొగ వ్యాపిస్తుండడంతో దగ్గరలో నివసించే ప్రజ లు అవస్థలు పడుతున్నారు. మున్సిపాలిటీలో డంపింగ్ యార్డు నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

కార్యరూపం దాల్చని బయోమైనింగ్

మున్సిపల్ కేంద్రంలో బయోమైనింగ్ ఆలోచన ఆచరణలో కార్యరూపం దాల్చడం లేదు. గతంలో మున్సిపాలిటీ పరిధిలోని శారాజీపేట గ్రామంలో సర్వే నెంబర్ 248లో 2 ఎకరాలు కేటాయించారు. ఆ స్థలంలో బండరాయి ఉండడంతో బయోమైనింగ్ ఏర్పాటు పనులు నిలిపి వేశారు. బయోమైనింగ్ ఏర్పాటైతే సేంద్రీయ ఎరువులు, ప్లాస్టిక్ ఇటుకలు, ఆక్యుప్రెషర్ మ్యాట్లు, టైల్స్ తయారు చేయొచ్చు అదేవిధంగా ప్లాస్టిక్ వ్యర్థాలను, పరిశ్రమలకు విక్రయించడం ద్వారా మున్సిపాలిటీకి అదనపు ఆదాయం సమకూర్చుకోవచ్చు.

ఇబ్బందులు పడుతున్నాం



వార్డుల నుంచి తెచ్చిన చెత్తను పెద్దవాగులో పారబోస్తున్నారు.చికెన్ సెంటర్ల నుంచి తెచ్చిన వ్యర్థాలు కలవడంతో దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో దారి గుండా వెళ్లాలంటే ముక్కు మూసికుని వెళ్లాల్సి వస్తోంది. రోడ్డు వెంబడి ఎక్కడపడితే అక్కడ చెత్తను పారబోస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నాం.

– చెరిగె శ్రీనివాస్, స్థానికుడు

సమస్య పరిష్కరిస్తాం



డంపింగ్ యార్డు నిర్మాణం కోసం స్థలం వెతుకుతున్నాం. వార్డుల్లో ఎక్కడపడితే అక్కడ చెత్తను వేయకూడదని ఆదేశాలిచ్చాం. ప్రతి రోజు వార్డుల్లోకి చెత్తబండిని పంపిస్తున్నాం. బయోమైనింగ్ స్థలం కోసం ప్ర భుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. డంపింగ్ యార్డును నిర్మించి సమస్యను పరిష్కరిస్తాం.

– పి.చక్రపాణి, మున్సిపల్ కమిషనర్

ప్రజల వద్దకు పాలనే ప్రభుత్వ లక్ష్యం



మాట్లాడుతున్న తడక వెంకటేశం

భూదాన్‌పోచంపల్లి : ప్రజలకు వద్దకే పాలన కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని టూరిజం పార్కులో కాంగ్రెస్ పార్టీ పట్టణ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 28 నుంచి జనవరి 6వరకు ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజాపాలనపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, కౌన్సిలర్లు భోగ భానుమతివిష్ణు, మోటె రజితరాజు, నాయకులు భారత వాసుదేవ్, గునిగంటి రమేష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మెరుగు శశికళ, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షురాలు కుడికాల సృజన, బండారు ప్రకాశ్‌రెడ్డి, యువజన అధ్యక్షుడు సీత సుధాకర్, జినుకల జయసూర్య, మక్తాల వెంకటేష్, తడక గౌరీశంకర్, కీర్తి సంజీవ, అంకం పాండు, రావుల జంగయ్య, గునిగంటి వెంకటేష్, కుక్క కుమార్, యతీనందం, వెంకటేశం, బాలరాజు, జింకల కుమార్, కూరపాటి బాబు, రుద్ర సూర్య ప్రకాశ్, యాదగిరి, జోగు శ్రీనివాస్, ఏజాస్ చందు, సాయి, నవీన్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

భువనగిరిటౌన్ : ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని రైతు సంఘం కార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా విస్తృత సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పంట రుణం రూ.2లక్షల మాఫీ, కౌలు రైతులకు ఎకరాకు రూ. 15 వేల రైతు భరోసాగా ఇస్తామని ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బబ్బూరి పోశెట్టి రేకల శ్రీశైలం చీరిక సంజీవరెడ్డి సుదగాని సత్య రాజయ్య,కోటరామచంద్రా రెడ్డి జిట్ట అంజి రెడ్డి, కేసి రెడ్డి పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం

చౌటుప్పల్ : రైతుల సంక్షేమమే ధ్యేయమని సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక సింగిల్‌విండో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సీజన్‌లో మండల వ్యాప్తంగా 2198మంది రైతుల వద్ద లక్షా81వేల 460 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. వారందరి ఖాతాల్లో ధాన్యం నగదు జమ చేసినట్లు తెలిపారు. ఎస్.లింగోటం గ్రామంలో 500 మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణం, చౌటుప్పల్‌లో 750మెట్రిక్ టన్నుల గోదాముకు ప్రహరీ నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, సీఈఓ ఎరుకల రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య శ్రీరాముడి అక్షింతల ఊరేగింపు



రాజాపేట : అయోధ్య శ్రీరాముడి అక్షింతల కలశాల ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

రాజాపేట : మండల కేంద్రంలో అయోధ్య శ్రీరాముడి అక్షింతల కలశాలను మంగళవారం ఆర్ఎస్ఎస్, విశ్వహిందూపరిషత్, భజరంగ్‌దళ్, రామభక్తులు, అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం కలశాలను గ్రామాల ప్రతినిధులకు పంపిణీ చేశారు. జనవరి 1న రామ నామ సంకీర్తనలతో పాటు నిత్యం హనుమాన్ చాలీసా నిర్వహించి జనవరి 15 వరకు ప్రతీ ఇంటికి పంపిణీ చేయనున్నట్లు ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు పబ్బోజు శ్రీనివాస్, కటుకం నామ్‌దేవ్, కటుకం లక్ష్మణ్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూర్గు సంతోష్‌రెడ్డి , మార్క శివ, పోచంగళ్ల బాబు, సట్టు నాని, కోయ అమర్‌నాథ్, సంపత్ పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం): అయోధ్య శ్రీరాముడి అక్షింతల ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

ఆత్మకూరు(ఎం): అయోధ్య శ్రీరాముడి అక్షింతలను మంగళవారం మండల కేంద్రంలో ఊరేగింపు నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయకోడె నగేష్, ఎంపీటీసీ యాస కవిత, వివిధ పార్టీల నాయకులు యాస లక్ష్మారెడ్డి, బీసు చందర్ గౌడ్, యాస ఇంద్రారెడ్డి, బొబ్బల ఇంద్రారెడ్డి, బీసు ధనలక్ష్మి, సోలిపురం అరుణ, గజరాజు కాశీనాథ్, బండారు సత్యనారాయణ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో దత్తాత్రేయ మహా యాగం



భువనగిరి : దత్తాత్రేయ మహా యాగంలో పాల్గొన్న భక్తులు



రాజాపేట : హోమం నిర్వహిస్తున్న ఆలయ పూజారులు

భువనగిరి : పట్టణంలోని రాగ సాయి నగర్ పరిధిలోని శ్రీ దత్త షిరిడిసాయి దేవస్థానంలో మంగళవారం దత్తాత్రేయ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో మహాగణతి పూజ, మండపారాధన, దత్తాత్రేయ స్వామివారికి విశేష పంచామృత నవకలశ అభిషేకాలు, గురు చరిత పారాయణం, సిద్ధమంగళ స్తోత్ర పఠనం, సహస్రార్చన, మధ్యాహ్నం హోమం , హారతి, మంత్రపుష్పం, అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం పల్లకీ సేవ, స్వరూప సిద్ధిదాస్ ప్రభు బృందంచే హరినామ, సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా జడ్జి మారుతిదేవి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బండారు యాదగిరి, ట్రస్ట్ సభ్యులు బండారు శ్రీనివాస్‌రావు, డాక్టర్ మంచాల నవీన్, డాక్టర్ రాధాకృష్ణ, లక్ష్మీనారాయణ, గోవర్ధన్, పూజారి నరేష్, షణ్ముఖ శర్మ, కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సుదర్శన నారసింహ హోమం

రాజాపేట : మండల కేంద్రంలోని శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో మంగళవారం సుదర్శన నారసింహ హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బెజుగం సంతోష్, నంగునూరి ప్రభాకర్, కృష్ణమూర్తి, ఇమ్మడి శ్రీను, ఠాకూర్ స్వరణ్‌పాల్ సింగ్ దంపుతులతో హోమాన్ని నిర్వహించారు. భక్తులకు దాత బోగ జ్ఞానేందర్ సహకారంతో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు చలివేదుల రామకృష్ణ శర్మ, ఆడెపు శ్రీశైలం, గౌటి లక్ష్మణ్, బెడిదె వీరేశం, పులిగిల్ల నర్సింహులు, బెజుగం నాగభూషణం, పెంట సత్యనారాయణ పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఆలయంలో మహా చండీ హోమం



రామన్నపేట : పడిపూజలో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు

భువనగిరి : పట్టణంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో మంగళవారం మహా చండీ హోమం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం గణపతి హోమం, కలశాభిషేకం, నవాభిషేకాలు, వస్త్రాలంకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బెలిదె వెంకటేశం, కాశీవిశ్వనాథ్ శర్మ, శివకిరణ్ శర్మ, నూనె వెంకటేశ్వర్లు, ఘటాని, మాజీ అధ్యక్షుడు ప్రభాకర్, రమేష్, రాజు, వినోద్, శ్రీధర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మీనానగర్‌లో అయ్యప్ప పడిపూజ..

పట్టణంలోని మీనానగర్‌లో నాయకులు హీరేకార్ శ్రీను ఆధ్వర్యంలో అయ్యప్ప పడి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రత్నపురం బలరాం, కైరం కొండ వెంకటేష్, పిట్టల బాలరాజ్, నాగరాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని సిరిపురం చేనేత సహకారం సంఘం ఆవరణలో మండల మహా పడి పూజను మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురుస్వాముల ఆధ్వర్యంలో అయ్యపస్వామి కి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి పుష్పార్చన చేశారు. వేడుకల్లో గురుస్వాములు రాపోలు విశ్వనాదం, అప్పం గోపాల్, అప్పం సత్యనారాయణ, నరసింహ, శ్రీను పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీసత్యదేవ సహిత అయ్యప్పస్వామి, శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయాల్లో మంగళవారం పలువురు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా దాతలు చింతల యాదిరెడ్డి-రాములమ్మ, సుధాకర్‌రెడ్డి-శ్రావ్య, డాక్టర్ అవ్వారి శ్రీనివాస ప్రసాద్-నీరజ దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో దేవాలయ కమిటీ అధ్యక్షుడు, ప్రతినిధులు, మాలధారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీపీఐ వ్యవస్థాపక దినోత్సవం



భువనగిరిటౌన్ : సీపీఐ జెండా ఆవిష్కరిస్తున్న ఏశాల అశోక్



సంస్థాన్ నారాయణపురం : పార్టీ జెండా ఎగురవేస్తున్న గోదా శ్రీరాములు

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం ఆ పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, సహాయ కార్యదర్శి చింతల మల్లేశం, బొమ్మాయిపల్లి కార్యదర్శి చింతల పెంటయ్య, నాయకులు బద్దం వెంకటరెడ్డి, కదారి మల్లేష్, సత్తయ్య, నర్సయ్య, అంకం నగేష్ పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని బస్వాపురం, కూనూరు గ్రామాల్లో మంగళవారం సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బస్వాపురం గ్రామంలో ఆ పార్టీ మండల కార్యవర్గ సభ్యుడు ఉడత రాఘవులు, కూనూరులో శాఖ కార్యదర్శి మరిపెల్లి రాములు ఆ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చిక్క భిక్షపతి, వడి శ్రీను, పాశం యాదగిరి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పాశికంటి లక్ష్మీనర్సయ్య, ఉప్పల ముత్యాలు, సీపీఐ మండల కార్యదర్శి జల్లి రాములు, నాయకులు బొబ్బల లాల్‌రెడ్డి, సుల్తాన్ పురుషోత్తం, దయాకర్‌రెడ్డి, సోలిపురం లింగారెడ్డి, గుర్రం రాజామణి, కల్వల నర్సయ్య, వెంకటేశ్వర్లు, నర్సయ్య, పరుశరాములు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలో సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణగౌడ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యల సాధనకు సీపీఐ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేటి బాలరాజు, బోళ్ల శ్రీనివాస్, బీరకాయల మల్లేష్, జివిలికపల్లి గణేష్, రేగు యాదయ్య, బీరకాయల ఈశ్వర్, నరసింహ్మ, పాండు, సిద్దులు తదితరులు ఉన్నారు.

అడ్డగూడూరు : మండల పరిధిలోని మానాయికుంటలో సీపీఐ వ్యవస్థాపక దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఉప్పుల శాంతి కుమార్, వంశీ ప్రశాంత్, ఏఐఎస్ఎఫ్ నాయకులు అభిలాష్, వంశీ కుమార్, నిఖిల్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ రాజీలేని పోరాటం చేస్తుందని ఆ పార్టీ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేష్ అన్నారు.

మండల కేంద్రంలో ఆ పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో వడ్లకొండ భారతమ్మ, ఉడుత మైసయ్య గౌడ్, ఎడిజర్ల సాయిలు, తుమ్మల జయమ్మ, జ్యోతి, లావణ్య, కమల పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, మచ్చ లక్ష్మీనారాయణ, బొడిగ సుదర్శన్, సల్వాది రవీందర్, ఎల్లంకి మహేష్, సుద్దాల సాయికుమార్, పోశబోయిన బందయ్య, మేడి దేవేందర్, జక్కుల లక్ష్మయ్య, నార్కట్‌పల్లి మచ్చగిరి, నరిగే యాదయ్య,సలిగంజి కృష్ణ కుమార్ పాల్గొన్నారు.

రాజాపేట : మండలవ్యాప్తంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, ఏఐటీయూసీ మండల కార్యదర్శి మూల పోచయ్య, జిల్లా నాయకులు ఆదినారాయణ, జంగ అంజయ్య, మూల హరినాథ్, దేవి సత్తయ్య, రాజయ్య, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : సీపీఐది పోరాటాల చరిత్ర అని ఆ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదరరెడ్డి అన్నారు. మంగళవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో సీపీఐ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఆ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అదే విధంగా పాటిమట్ల గ్రామంలో సీపీఐ జెండాను ఆ పార్టీ నాయకులు ఎగుర వేశారు. ఆయా కార్యక్రమాల్లో సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశికంటి లక్ష్మీనర్సయ్య, గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య, పుల్కరం మల్లేషం, పోచం కన్నయ్య, పెండెం వెంకటేశ్వర్లు, లక్ష్మీనర్సయ్య, యాదగిరి, వీరస్వామి, లక్ష్మణ్, కడమంచి సాయిబాబా, పస్తం భాస్కర్, ఈశ్వరయ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేది సీపీఐ అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జెండాను ఎగురవేసి మాట్లాడారు. పేద ప్రజల అభ్యున్నతి కోసమే సీపీఐ పోరాటాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దుబ్బక భాస్కర్, బచ్చనగోని గాలయ్య, చిలువేరు అంజయ్య, సుర్వి నర్సింహ్మ, యాదయ్య, నర్సింహ, సంజీవ, ముత్యాలు, శంకరయ్య పాల్గొన్నారు.

రామన్నపేట : పేదల పక్షాన సీపీఐ రాజీలేని పోరాటం చేస్తుందని ఆ పార్టీ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ అన్నారు. మంగళవారం పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రామన్నపేటలో ఆ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో గొరిగె నర్సింహ, శివరాత్రి సమ్మయ్య, ఊట్కూరి భగవంతం, రచ్చ యాదగిరి, ఊట్కూరి క్రిష్ణ, కూనూరు లక్ష్మన్, ఏనూతల రమేష్, జగన్నాదం, గాలయ్య, ఎస్ఎన్ చారి, సింగం మల్లేశం, వీసం యాదగిరితోటకూరి అంజయ్య, బండ స్వామి, మోటె నగేష్, కర్రె మల్లయ్య, దస్తగిరి, ఖలీం, నవీన్, పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: పేద ప్రజల సమస్యలపై సీపీఐ నిరంతరం పోరాటం చేస్తుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యురాలు బండి జంగమ్మ, మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, బబ్బూరి శ్రీధర్, మహేందర్, రాములు, బంగారు, రాజు, రాయగిరి బాలకిషన్, మూనుకుంట్ల నర్సమ్మ, ఆరె పుష్ప, చందునాయక్, కాటం శ్రీకాంత్, పాకాలపాటి రాజు, ముక్కెర్ల పెంటయ్య, ఇందిరా, భాగ్యమ్మ, లక్ష్మీబాయి, తోట రాములు, నర్సింహ, శేఖర్, వెంకటేష్ పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట: కేక్ కట్ చేస్తున్న నాయకులు



ఆత్మకూరు(ఎం): సీపీఐ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



మోత్కూరు : పార్టీ జెండా ఎగుర వేస్తున్న నాయకులు

ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డిని కలిసిన నాయకులు

వలిగొండ : మండలంలోని టేకులసోమారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కలిసి సన్మానించారు. గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి శ్రీనివాస్ రావు, చేగూరి మల్లేశం, అజిమాలాన్ బాబా, బాల రాజు తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు సన్మానం

భూదాన్‌పోచంపల్లి : తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను మంగళవారం హైదారాబాద్‌లోని ఆయన నివాసంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సూరెపల్లి రమేశ్, భోగ స్వామి, రాపోలు శ్రీనివాస్, కట్కూరి పాండు, సూరెపల్లి నిఖిల్ పాల్గొన్నారు.

యువతులు ధైర్యంగా ముందుకు సాగాలి

రామన్నపేట : యువతులు సమాజంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తూ ధైర్యంగా ముందుకు సాగాలని మాజీ ఎంపీటీసీ, సింగిల్‌విండో డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరాచారి అన్నారు. యువ సంఘర్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీహిందూ కళాశాలలో నిర్వహించిన ఝాన్సీరాణి శౌర్య సాధన ముగింపు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రామాచారి, నీరజ, సుదర్శన్, రవి ఉన్నారు.

టీడీపీ మండల అధ్యక్షుడు నీల యాదయ్య మృతి

రామన్నపేట : టీడీపీ మండల అధ్యక్షుడు నీల యాదయ్య(52) మంగళవారం మృతి చెందాడు. మండలంలోని లక్ష్మాపురంలోని ఆయన స్వగృహంలో మంగళవారం మధ్యాహ్నం గుండెపోటుకు గురై మృతి చెందాడని స్థానికులు తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

హనుమాన్ మాలధారుల పాదయాత్ర

బొమ్మలరామారం : మండలంలోని సోలీపేట్ గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణం సందర్భంగా హనుమాన్ మాల ధరించిన పలువురు మంగళవారం యాదగిరిగుట్టకు పాదయాత్రగా బయలు దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గోలిపల్లి పోషం రెడ్డి, ఉడుతల శ్రీనివాస్ గౌడ్, తాళ్ల రవీందర్ రెడ్డి, ఉడుతల రాజేష్ గౌడ్,పింజర్ల కనకరాజు, గుల్లని ఉపేందర్, ఉడుతల భరత్ గౌడ్, శ్రీకాంత్, నాగరాజు, వంశీ, చందు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

తుర్కపల్లి: మండలంలోని కొత్తబాయి తండా కు చెందిన బానోత్ లాలునాయక్ మృతి చెందాడు. మంగళవారం మృతుడి కుటుంబ సభ్యులను పల్లెపహాడ్ సర్పంచ్ సొక్కల మోహన్‌రెడ్డి పరామర్శించి రూ. 5 వేల ఆర్థికసాయం అందజేశారు.కార్యక్రమంలో హరినాయక్, సగ్రీవచారి, సతీష్, మల్లయ్య, విజయ్‌నాయక్, తిరుపతినాయక్ పాల్గొన్నారు.